# 18. కామానికి కళ్లెందుకు?

రంగారావు చాలా ఉత్సాహంగా ఉన్నాడు. మూడువారాలు పుట్టి నింట్లో ఉండి భార్య యీ ఉదయమే వొచ్చింది. విరహతాపమంతా యీ రాత్రి వొదిలించుకునేందుకు రంగారావు ఉవ్విళ్ళూరుతున్నాడు.

వ్యాపారానికీ, స్వసౌఖ్యానికీ ఎప్పుడూ పొత్తు పొసగదు. రెండింటిలో ఏ వొక్కదాన్నీ వొదులుకోవటమూ కుదరదు. ఏదో విధంగా అన్వయించి, రెండింటిలోనూ ఏ ఒక్కదాన్నీ వొదులుకోకుండా సమర్థించుకు రావటం లోనే తెలివి కనిపించాలి. ఇలాటి తెలివి, రంగారావు అనేక సందర్భాలలో లోగడే రుజూచేస్తూ ఉన్నాడు.

ఇప్పుడుకూడా అలాటి ఇబ్బందే ఎదురైంది. మధ్యాహ్నం భోజనానికి ఇంటిక్కూడా వెళ్ళకుండా, మద్రాసు వెళ్ళవలసిన పొగాకును దగ్గిరుండి లారీకి ఎత్తించాడు. సాయంత్రం ఆరింటికే ఆ పని పూర్తిచేసుకొని, ఇంటి దగ్గిరి కార్యక్రమాన్ని గూర్చి లొట్టలువేస్తూ హడావిడిగా గృహోన్ముఖుడయ్యాడు.

నిజానికి తనుకూడా లారీలోనే వెళ్ళి ఉండవలసింది. స్వసౌఖ్యానికి అది అడ్డంకి కనుక, తను రాత్రి మెయిల్‌లో వెళ్ళేందుకు నిశ్చయించుకున్నాడు. యీలోగా విరహతాపమంతా తీర్చుకుంటే, మరో నాలుగురోజులు ఎలాగూ వ్యాపార రంగంలో చిందులు తొక్కవలసి ఉంటుంది కనుక, ఐదోనాడు విల్లు విడిచిన బాణమల్లే మళ్ళీ భార్య దగ్గిరికి వొచ్చి పడొచ్చు.

మానవుడి పథకాలకు విధి ఎప్పుడూ అడ్డు తగులుతూనే వుంటుంది. రంగారావు ఇంటికి వొచ్చి వాకిటజేరిన భార్యను చూడగానే హతాశుడయ్యాడు. నవనాడులూ కుంగిపోయినట్లయింది.

ఏదో విధంగా ఆమెకు నచ్చచెప్పి కార్య సాఫల్యం చేసుకోవాలని విశ్వప్రయత్నం చేశాడు. చీరెమాసినా దాంపత్య నిర్వాహణ వాయిదా వేయనక్కర్లేదని, సెక్స్ విజ్ఞానవేత్తల అభిప్రాయాలనూ, అథారిటీలనూ వల్లించాడు. కాని పూర్వాచార పరాయణురాలైన ఆ ఇల్లాలు యీ అభిప్రాయాలను తుడిచి విసిరి పారేసింది. మడీ మైలా కాని మనుషులు అనాగరికులే అంది! చెవిటికి శంఖూదటం దండగని రంగారావు తేల్చుకున్నాడు.

లోలోపలి అశాంతి అనే అగ్నిపర్వతం పేలినట్లయింది రంగారావుకు. యీ రాత్రి ప్రయాణం సాగించి తీరాలి. తీవ్రంగా ప్రవహించే వేడి లావాల్ని వొదిలించుకునే ఇతర ప్రయత్నాలకు వ్యవధిలేదు. అశాంతిలోనే మద్రాస్ జేరి అక్కడ దీని పని పట్టటం మినహా మరోమార్గం కనిపించటం లేదు.

ఎంతో చిరాకుతో రెండు గంటలు ముందుగానే స్టేషన్‌కు జేరాడు. మెయిల్ గంట లేటని తెలుసుకోగానే-యీనాడు తనకంతా చుక్కెదురుగానే ఉన్న దనుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ టిక్కెట్‌కొని, ప్లాట్‌ఫారం మీద పచార్లు చేయసాగాడు; అలగా జనం తప్ప. కంటికి ఇంపైన కాంత ఒక్కతె కూడా అతని కంటపడక పోవటం కంటక ప్రాయంగానే ఉన్నది.

రాత్రి ఒంటిగంటకు వొచ్చే మెయిల్‌లో ఫస్ట్‌క్లాస్ బెర్త్ దొరుకుతుందా అనే సందేహం మనసులో పీకుతోంది. డబ్బుంటే అనుభవించే అవకాశం లేకపోవడం దారుణం! విధి వికటాట్టహాసానికి ఇంతకన్న రుజువేం కావాలి?

కాలుకాలిన పిల్లివలె ప్లాట్‌ఫారంమీద పచార్లు చేస్తూ. క్షణమో యుగంగా గడపసాగాడు. గంటన్నర లేటులో మెయిల్‌వొచ్చి ఆగింది. ఆదరాబాదరాగా రంగారావు ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ దగ్గిరికి పరుగెత్తాడు.

ఒక పెద్దమనిషి కూలివాళ్ళతో సామానులు పట్టిస్తున్నాడు. ఆయన ఖాళీచేసిన బెర్త్ దొరుకుతుందనే ఆశ కలిగింది రంగారావుకు. తన అదృష్టం అంతవరకేనేమో? కాళ్ళు ముడుచుకొని నిద్రపట్టించుకొని, యీ రాత్రి గడుపుతే రేపటి సంగతి చూడొచ్చు.

హేండ్‌బాగ్‌తో సహా చప్పున కంపార్ట్‌మెంట్‌లో దూరాడు. 'ఎ' కాబిన్ కాళీ అవుతోంది. ఒక వైపున ఉన్న అప్పర్ అండ్ లోయర్ బెర్త్‌లు రెండూ ఖాళీ. లోయర్ బెర్త్‌మీద రంగారావు దుప్పటి పరిచాడు. ఆ పెద్దమనిషి సామనుల్తో నిష్క్రమించగానే - మరెవ్వరూ జొరబడకుండా తలుపుకు బోల్ట్ వేసేశాడు రంగారావు.

ఎదురు లోయర్‌బెర్త్‌మీద ఒకామె పడుకొని వుంది. ఆ అప్పర్ బెర్త్‌మీద మొగాడు గుర్రుపెడుతున్నాడు. కాబిన్‌లో లైటు వెలగటం లేదు. కారిడార్‌లో వెలిగే లైట్ గుడ్డి వెలుగుమాత్రం తెలుస్తోంది. మనుషులు ఆకారాలు తప్ప ఇతర హావభావాలు కానీ, రూపవిశేషాలు కానీ తెలియరావటం లేదు.

మెయిల్ బయలుదేరింది. రంగారావు నడుం వాల్చాడన్నమాటే కాని, నిద్ర రావటం లేదు. యీ కామతాపం తగ్గందే తనకు మనశ్శాంతి ఉండదు. ఎదురు బెర్త్‌మీద ఉన్న స్త్రీ ఆకారం వెనక భాగమంతా ఔట్‌లైన్ కనిపిస్తూ మరీ రెచ్చగొడుతోంది.

చిన్నప్పట్నుంచీ రంగారావు సాహసికుడుగానే బతికాడు. కంటికి నచ్చిన ఆడదాన్ని ఏదో వొక మిషమీద పలకరించటం పరిపాటి. ఒకవేళ బెడిసికొట్టి, ఆ ఆడది నాలుగు తిట్లు తిట్టినా, వాటిని దీవెనలుగా భావించి చల్లగా జారుకుంటాడు. తన తప్పున్నది

కనుక తిట్టిందిలెమ్మిని సమాధానపడే రకం. అలాటి సాహసం యీ క్లిష్ట పరిస్థితిలో తనను రక్షిస్తుందా అనే ఆలోచనలతో రంగారావు తెకతెకలాడసాగాడు.

ఇంత సాహసాన్ని గుర్చి తానెప్పుడూ తలపోయలేదు. గుండెలో గుర్రాలు గేలప్ చేస్తున్నవి. ఐతే కామం ఆ భయాన్నంతటినీ కాల్చి బూడిద చేసేసింది.

సాహసంలోకి జొరబడే ముందు, ఒకవేళ బెడిసికొడితే నిష్క్రమణ మార్గాలూ, సురక్షితంగా కాకపోయినా, భరించ గలిగిన డామేజ్‌తో బైటపడే దారుల్ని గూర్చి ముందుగానే పథకం వేయకుంటే – పద్మవ్యూహంలో ప్రవేశించిన అభిమన్యుడి గతవుతుంది.

కంపార్ట్‌మెంట్ చీకటిగా ఉండటం మొదటి అవకాశం. చీకట్లో ఎవరు, ఎవరో తెలియదు. కనుక తను ఆమె పక్కన జేరుతే, బహుశా తన భర్తే ననుకుంటుంది. ఐతే బాగా అలవాటైన గుర్రం, రౌతును చూడకపోయినా, సవారీకి ఎక్కగానే రౌతు మారాడనీ, తదనుగుణంగానే తాను దౌడు తీయవలసి ఉంటుందనీ గ్రహిస్తుంది. అదేవిధంగా వ్రతం చెడట మారంభించకనే, ఆమెకు పరపురుష సంపర్కమిది అని తెలిసి వొస్తుంది. అప్పుడు అరుస్తుందా? గోల చేస్తుందా? అనాలోచితంగా అలాటి పిచ్చిపనులు చేస్తే, తను గోలయి భర్త దృష్టిలో కులటవుతుంది. చేతులు కాలాక ఆకులు పట్టడం దేనికనీ, గొడవ కాకుండా యీ గణ్ణం గడపటమే మేలనీ ఊరుకుంటే, తన కామజ్వాలలు చల్లారుతవి.

–లేక ఆమె గొడవ చేస్తే ఆమెకు వొచ్చిపడే ప్రమాదంతో తనకు సంబంధం ఉండదు. పోతే తన శరీరం చెడకుండా, అవమానం పాలవకుండా తప్పించుకునే మార్గాలేమిటి?

తన కేబిన్ 'ఎ' కావటంవల్ల ఎటుపడితే అటు దిగేందుకు వాటంగా చాలా దాపులోనే ఉన్నాడు. హేండ్‌బాగ్ ఒక్కటే కనుక దాన్ని చేత్తో పట్టుకొని గొలుసు లాగి రైలు వేగం తగ్గగానే దిగి గాఢాంధకారంలోకి మాయమై పోవచ్చు!

యీ కాస్త వైభోగానికీ ఇంత రిస్క్ తగునా అనే ఆలోచన రంగారావుకు రాలేదు. కామాంధకారంలో ఏదీ కనిపించదు కనుక, ఇతర ఆలోచనలు లేకుండానే ముందున్న అగాధంలోకి అమాంతం దూకేందుకు సంసిద్ధుడయ్యాడు.

మెల్లిగా లేచి ఎదురు బెర్త్ మీదికి వెళ్ళాడు. పై బెర్త్ మీది పురుషుడు అటు తిరిగి ఉన్నాడు. ఆమె కూడా అటే తిరిగి ఉన్నది. మెల్లిగా ఆమెకు సమానాంతరంగా ఆమె పక్కనే పవళించాడు. తొందరపెడుతూ, పైకి ఎగిసి దూకే కామాగ్ని జ్వాలాజిహ్వల్ని అదుపులో పెట్టుకుంటూ శరీరాంగాల్ని వాటి విధి నిర్వహణలకు పురిగొల్పసాగాడు.

హఠాత్తుగా మీదపడితే ఆమె గాభరాపడుతుందేమోనని క్రమక్రమంగా ఆమెను ఆక్రమించాలని నిశ్చయించుకున్నాడు రంగారావు. వేడితో వాడితేలిన వేళ్ళను ఆమె వీపు మీది నుంచి పమిటలోకి జార్చాడు. కాముక వ్యాపారంలో ఆరితేరిన ఆ వేళ్ళు

ఆమె వక్షోజాలను తాకగానే రంగారావులో జలదరింపు బయలుదేరింది; చిత్రం- సరిగ్గా అదే సమయానికి ఆమెలో కలిగిన సంచలనం తాలూకు పులకరింపు, పలకరింపై రంగారావులో మిగిలివున్న సలపరింపులకి పురెక్కించింది.

ఆమె మెల్లిగా రంగారావుకు అభిముఖంగా తిరిగింది. ఈ స్థితి నాయకుడికి సుఖకరంగానూ, వాటంగానూ ఉండగలదని ఆమె ఆశించింది నిజమే! రంగారావు ఆమె పైనుంచి చేతులు పోనిచ్చి, బాడీ హుక్కుల్ని తొలగించాడు. మచ్చుకైనా కనిపించని విముఖత్వం, సముఖత్వంగా తోచింది.

ఆమె పూర్ణ కలశాలు అతని చేతుల్లో ఇమిడినవి. ఎదురు తిరిగిన విధి, వాలైంది. పూర్ణపరాజయం క్షణంలో విజయమై నట్లయింది.

రంగారావు ఆమె శరీరానికి తన శరీరాన్ని అదుముకుంటున్నాడు. ఆ వొత్తిడి చాలదన్న విధంగా ఆమెకూడా మరింత చేరువవుతూ, అతని పెదవులకు తన పెదవుల్ని అందించింది. బహుశా తన భర్తే ననుకుంటోందేమో? ఏమైతేనేం- తన యాక్షన్‌కు సరిసమానమైన రీ యాక్షన్ కన్న నాయకీ నాయకులు కోరదగిందేముంది? రసిక శిఖామణుల సమ్మేళనం స్వర్గానికి జానెడు ఎడంలోకి ఉభయుల్నీ జేరవేసింది.

రంగారావు ఆమెను పూర్తిగా ఆక్రమించాడు. రైలు కుదుపులు కూడా రంగారావు చలనానికి తాళం వేసినవి. గాలివానలాటి అతని కామోద్రేకాన్ని సాగరంవలె ఆమె స్వీకరించి హరాయించుకుంటోంది. ఉప్పెనలాటి ఆ ఉద్రేకంలో నిశిత నఖ క్షత ప్రయోగాలు ఒళ్ళు తెలియకుండానే ఆనంద చిహ్నాలుగా వారి శరీర భాగాలను అలంకరించినవి.

రంరాగావు దొంగతనంగా పాలుతాగిన పిల్లల్లే లేచి బాత్‌రూమ్‌కు వెళ్లొచ్చి, తృప్తిగా పడుకున్నాడు. నిద్రపట్టలేదు. కామవాంఛలు పూర్తిగా తీరలేదనేందుకు అదొక సూచన. ఆమె పరపురుషుడని గ్రహించిందా? గ్రహించే మిన్నకున్నదా? లేక తనవలెనే కామాంధకారంలో తన భర్తకూ పరాయి మొగాడికీ తేడా ఆమెకు తెలియలేదా? ఆమె ఏమనుకుంటేనేం గానీ- మరోసారి కూడా తనను నిరాకరించదు. కాస్త సందుపెట్టిన ఆడది, మరెంత దారన్నా ఇవ్వకా తప్పదు.

మరొక్కసారి పరిసరాల్ని పరామర్శించాడు రంగారావు. అంతా తనకు అనుకూలంగానే ఉన్నది. మళ్ళీ ఎదురు బెర్త్ మీదికి జేరాడు. ఆమెకూ కామ శాంతి కాలేదేమో, తన స్పర్శ తగలగానే తనకు శ్రమ తగ్గిస్తూ వొళ్లప్పగించింది. రంగారావు రతి సామ్రాజ్యాన్ని ఏలటం మొదలైన రజతోత్సవ సంవత్సరం ఇది. ఈ పావు శతాబ్దంలోనూ రతిలో ఇంత గొప్ప కో ఆపరేషన్‌ను అతడు ఎరగడు. రెండు దులపరింపుల్తో తనను వొదిలిపోయిన కామోద్రేకం, తన స్థానే నిద్రాదేవిని తోడు పంపగా, రంగారావు ముడుచుకొని హాయిగా నిద్ర కుపక్రమించాడు.

❋ ❋ ❋

రైలు వేగం తగ్గుతూండగా రంగారావుకు మెళుకువొచ్చింది. బాగా తెల్లవారింది. ఎదురు బెర్త్ మీద ఆమె కూర్చొని ఉన్నది. ఆమె పక్కనే ఆమె భర్త కూర్చున్నాడు. ఆమె ఆప్యాయంగా భర్తచేతిని నిమురుతోంది. అతడు కిటికీలోంచి వేరొక దిక్కు చూస్తున్నాడు.

రంగారావు కళ్ళునులుపుకొని లేచి కూర్చున్నాడు. రాత్రి తాను అనుభవించిన అంగన చత్రం చూసి లొట్టలు వేస్తున్నాడు. తనకు పట్టిన అదృష్టాన్ని అభినందించు కుంటున్నాడు.

హఠాత్తుగా ఆమె మొహం ఇటు తిప్పింది.

రంగారావు కళ్ళముందు భూత, ప్రేత పిశాచగణాలన్నీ దిగంబరంగా నాట్యమాడుతున్న ట్లనిపించింది.

రాత్రి తాను ఆ చీకట్లో నవయవ్వనమైన, మదించిన, కామంతో కైపెక్కిన ఆమె శరీరాన్ని – రంభ, ఊర్వశీ, తిలోత్తమల కాయమని భ్రమిశాడు. ఇప్పుడా మొహంలో లంఖిణీ, పూతనా మొదలైన వాళ్ళ కళలు మినహా మరేం కానరావటంలేదు. ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్స్ దేవకన్యల కోసమే ప్రత్యేకించబడినవనే భ్రమ పటాపంచలైంది.

మశూచికపు మచ్చలు – గోడంతా కొట్టిన పిడకల వలె మొహమంతా ఉన్నవి. కనుగుడ్లు కనిపిస్తున్నవి కాని, వాటితో ఆమె చూడలేదనే విషయం రంగారావుకు క్షణంలో అర్థమైంది. కామాంధతకు తోడుగా అసలు అంధత్వం కూడా జోడై, తన నామె నిరాకరించలేదేమో? యీ భీకరాకారాన్ని తట్టుకోలేకనే ఆమె భర్త చాలాకాలంగా దూర దూరంగా ఉంటున్నాడేమో? తన స్పర్శ తగలగానే ఆమెకు కామదేవుడే ప్రత్యక్షమైనట్లయి, హృదయపూర్వక స్వాగతమిచ్చి ఆరాధించిందేమో? ఏమైతేనేం – తాను అనుభవించింది యీ పీడాకారాన్నే అనే తలపు రాగానే తల తిరిగిపోయింది. కడుపులో చెయ్యిపెట్టి దేవినట్లయింది. వాంతయ్యేట్లుండి, చప్పున హేండ్‌బాగ్ తీసుకొని బైటపడ్డాడు.

వెనకనుంచి దెయ్యాలూ, భూతాలు తరుముతున్నట్లయింది. మెయిల్ గూడూరు ప్లాట్‌ఫారం మీద ఆగకముందే ఒక్క దూకు దూకి, గేటువైపు చకచకా పరుగెత్తాడు. ఈ రైలులో ప్రయాణం చేయటం దుర్లభం! దాహమైందని తెలియక మురికినీళ్ళు తాగి, తీరా మురికి నీరని తెలిసినప్పటి మనస్తత్వం రంగారావులో పనిచేస్తోంది. స్వీట్ తిన్నాక సముద్రం నీరు తాగినట్లయింది.

మద్రాస్‌దాకా వున్న ఫస్ట్‌క్లాస్ టిక్కెట్‌ను ఇచ్చేసి గూడురులోనే దిగి పరుగులెత్తే పెద్దమనిషి(!)ని టిక్కెట్ కలెక్టర్ విచిత్రంగా చూశాడు!